నేడు మండల మహిళా నాయకుల సమావేశం

రేగా కాంతారావు

మణుగూరు టౌన్, నవంబర్ 18 : నియోజకవర్గ కేంద్రమైన మణుగూరులో బీఆర్ఎస్ మండల మహిళా నాయకుల సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేసినట్లు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు. సింగిల్ ఎజెండా పార్టీ పునర్నిర్మాణం మహిళా మండల పట్టణ గ్రామ, బస్తీ అధ్యక్షుల ఎంపిక కోసం ప్రత్యేక సమావేశం జరుగుతుందని, మణుగూరులోని తెలంగాణ భవన్‌లో ఉదయం 9:30 గంటలకు సమావేశం జరగనుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాలకు మెచ్చా పరామర్శ

అగ్ని బాధితులను పరామర్శిస్తున్న మెచ్చా

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 18: మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం మండలంలో పర్యటించారు. వివిధ గ్రామాల్లోని బాధిత కుటుంబీకులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. నాయకులు కందుల రాజమోహన్ రెడ్డి, సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

మొక్కలు పంపిణీ చేస్తున్న అధికారులు

మణుగూరు టౌన్, నవంబర్ 18 : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని మణుగూరు ఏరియా జీఎం శ్యాంసుందర్ అన్నారు. సోమవారం మణుగూరు మండలం తిర్లాపురం బతుకమ్మ సెంటర్‌లో సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో గ్రామస్తులకు కొబ్బరి, మామిడి, జామ, పనస, నిమ్మ, బత్తాయి, సపోటా, 250 ఉచిత పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, మేనేజర్ రాజేశ్వరరావు, ఏరియా అధికార ప్రతినిధి రమేష్, పర్యావరణ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

పరిశీలించి మాట్లాడుతున్న సీఎస్ఎఫ్ రాష్ట్ర పరిశీలకుడు

మణుగూరు టౌన్, నవంబర్ 18 : మౌలిక భాషా గణిత సామర్థ్యాల (ఎఫ్ఎల్ఎన్) అమలు కార్యక్రమంలో భాగంగా సీఎస్ఎఫ్ (సెంట్రల్ స్వేర్ ఫౌండేషన్) రాష్ట్ర పరిశీలకులు కార్తీక్ పాఠశాలలను తనిఖీ చేశారు. మండలంలోని కొండాయిగూడెం, రామానుజవరం, చిక్కుడుగుంట, కూనవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వారికి అందుతున్న విద్యా వనరులను చూశారు. విద్యార్థులతో మాట్లాడి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఈవో స్వర్ణజ్యోతి, పాఠశాలల టీచర్లు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల అందజేత

సర్టిఫికెట్ అందుకుంటున్న అభ్యర్థులు

భద్రాచలం, నవంబర్ 18 : పీఎం విశ్వకర్మ యోజన శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్టిఫికెట్లను జిల్లా పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ ఆకుల నాగేశ్వరరావు సోమవారం భద్రాచలంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తులను దేశవ్యాప్తంగా ప్రజలను ప్రోత్సాహించడంలో భాగంగా ఈ పథకం అద్భుతంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, అభ్యర్థులు పాల్గొన్నారు.

వైభవంగా పుష్పాంజలి సేవ

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి అనుబంధ ఆలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి(శివాలయం) ఆలయంలో భక్తులు పెద్దఎత్తున చేరుకున్నారు. ఆలయంలో స్వామివారికి పుష్పాంజలి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఈఈ రవీంద్రనాథ్, ఏవో భవానీ కృష్ణ, ఏఈవో శ్రావణ్‌కుమార్, ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబా, అర్చకులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

పాల్వంచ రూరల్, నవంబర్ 18: మండలంలోని జగన్నాథపురం, కేశవాపురంలో సోమవారం సమగ్ర కుటుంబ సర్వేను డీఎల్‌పీవో రమణ పరిశీలించారు. ఎంపీవో నారాయణ పాల్గొన్నారు.

ఎం.కామ్‌లో స్పాట్ అడ్మిషన్లు

పాల్వంచ రూరల్, నవంబర్ 18: పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎం.కామ్ కోర్సుల్లో ఈ నెల 20 వరకు స్పాట్ అడ్మిషన్లు ఉంటాయని ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 79812 59800 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అక్రమ తవ్వకాలకు బ్రేక్

రోలింగ్ తర్వాత తెల్లగా (తెల్ల సుద్ద రాయి) కనిపిస్తున్న గ్రావెల్ పనులు

మద్దికొండ - నారంవారిగూడెం
బీటీ రోడ్డు పనుల్లో నాణ్యత డొల్ల

'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన కథనం

'నమస్తే' ఎఫెక్ట్

అశ్వారావుపేట, నవంబర్ 18: మండలంలోని మద్దికొండ–నారంవారిగూడెం క్రాస్ రోడ్ బీటీ రోడ్డు నిర్మాణం నాణ్యత లోపాలపై 'నమస్తే తెలంగాణ'లో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గ్రావెల్‌కు బదులు జోగురు రాళ్లు వినియోగించడంపై విచారణ నివేదికను ఆర్అండ్‌బీ డీఈ శ్రీనివాస్ సోమవారం ఎస్ఈకి పంపించారు. నాణ్యత లేని గ్రావెల్ పనులకు బిల్లులు చెల్లించబోమని 'నమస్తే తెలంగాణ'తో డీఈ చెప్పారు. సిబ్బంది కొరత కారణంగా నిర్మాణ పనులను పూర్తి స్థాయిలో పర్యవేక్షించలేకపోతున్నామని అన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని పంచాయతీ కార్యదర్శి సమ్మయ్యను తహసీల్దార్ పి.కృష్ణప్రసాద్ ఆదేశించారు. అక్రమంగా తరలిస్తున్న వాహనాలను అడ్డుకునేందుకు పంచాయతీ సిబ్బంది సోమవారం ప్రయత్నించినప్పటికీ కాంట్రాక్టర్ సిబ్బంది ముందుగా పట్టించుకోలేదు. ఆ తర్వాత, టిప్పర్ లారీలు వెళ్లిపోయాయి. జేసీబీలు మాత్రం అక్కడే ఉన్నాయి.

తేమ శాతం తగ్గకుండా చూసుకోవాలి

పాల్వంచ రూరల్, నవంబర్ 18: రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు తేమ శాతం 17 ఉండేలా చూసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శంభోశంకర్ కోరారు. మండలంలోని సోములగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. సిబ్బందితో మాట్లాడుతూ.. సన్నరకాల ధాన్యం బస్తాలపై మార్క్ చేయాలని, వాతావరణ పరిస్థితులను బట్టి టార్పాలిన్లు ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

భద్రాద్రి వారధిపై వెలిగిన విద్యుత్ దీపాలు

– 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

పాత వంతెనపై వెలుగుతున్న విద్యుత్ లైట్లు

బూర్గంపహాడ్, నవంబర్ 18 : అంతరాష్ట్రాలకు రాకపోకలు సాగించే సారపాక– భద్రాచలం వంతెనపై గత మూడురోజులుగా విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో 'చీకటిమయంగా పాత వంతెన' అనే శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో సోమవారం కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు ఎట్టకేలకు విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టడంతో సోమవారం రాత్రి వెలుగులు కనిపించాయి. వాహనదారులు, ప్రయాణికులు, భక్తులు 'నమస్తే తెలంగాణ' కథనానికి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

గృహజ్యోతి 'బాధితుల' వినతి

దరఖాస్తులను ఎంపీడీవోకు ఇస్తున్న గృహజ్యోతి బాధితులు

చండ్రుగొండ, నవంబర్ 18: ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న గృహజ్యోతి పథకంలోని డొల్లతనం బయటపడుతున్నది. మండలంలోని 14 పంచాయతీల్లో సుమారు 140 మంది అర్హులకు ఈ పథకం కింద జీరో కరెంట్ బిల్ ప్రయోజనం అందడం లేదు. ప్రజాపాలన దరఖాస్తులను అప్‌లోడ్ చేసేటప్పుడు కంప్యూటర్ ఆపరేటర్లు.. గృహజ్యోతి పథకం వద్ద 'నాట్ అప్లయిడ్' అని టైప్ చేసి అప్‌లోడ్ చేశారు. దీంతో, నిర్ణీత యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న వారికి జీరో బిల్ రావడం లేదు. తమకు జీరో బిల్ రావడం లేదంటూ వారు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. వీరిలో కొందరు సోమవారం ఎంపీడీవో అశోక్‌కు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సమస్యపై ఎంపీడీవో అశోక్‌ను 'నమస్తే' వివరణ కోరింది. ''దరఖాస్తులను పరిశీలించాం. ఆన్‌లైన్‌లో చూస్తే. 'నాట్ అప్లయిడ్' అని కనిపిస్తున్నది. దీనిని ఎడిటింగ్ చేసేందుకు ఆప్షన్ లేదు. ఈ సమస్యను ఉన్నతాధికారులకు తెలిపాం. త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాం'' అన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 18 : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపజేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

నృత్య పోటీల్లో మనోజ్ఞ ప్రదర్శన

సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారులు

పాల్వంచ, నవంబర్ 18: హైదరాబాద్ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి కార్తీక మాస నృత్య ప్రదర్శనలు ఇటీవల జరిగాయి. స్థానిక సంతోషిమాత నిలయం నుంచి నాట్య గురువు వరలక్ష్మి ఆధ్వర్యంలో 21 మందితో కూడిన శిష్య బృందం ప్రదర్శన ఇచ్చింది. ఈ బృందానికి సర్టిఫికెట్లను పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ ఎగ్జామినర్ డాక్టర్ ప్రసన్నరాణి అందించారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న సీఐ

రామవరం, నవంబర్ 18: మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై చుంచుపల్లి మండలం ధన్బాద్ పంచాయతీలో సోమవారం అవగాహన సదస్సును టూటౌన్ సీఐ రమేష్ నిర్వహించారు. నాయకులు జేమ్స్ సునీల్, కీర్తి కుమార్, నగేష్, నాగరాజు, శంకర్, రచ్చ రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాజేశ్వరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెం, నవంబర్ 18 : దుమ్ముగూడెం గ్రామానికి చెందిన కుప్పిలి రాజేశ్వరి అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల కన్వీనర్, కో–కన్వీనర్ కణితి రాముడు, ఎండీ.జానీపాషా హాజరై రాజేశ్వరి చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. లంకా శివ, జిలకర గంగరాజు, కుప్పిలి చిట్టిబాబు, వాగే కృష్ణ, పోషణరావు పాల్గొన్నారు.

చంటిపాప వైద్యం కోసం : ఐటీడీఏ పీవో ఆర్థికసాయం

ఆర్థికసాయం చెక్కును అందిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, నవంబర్ 18 : పుట్టుకతోనే నిమ్ము వ్యాధితో బాధపడుతున్న చంటిపాప వైద్యం కోసం భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐటీడీఏ రిలీఫ్‌ఫండ్ నుంచి రూ.25 వేల చెక్కును సోమవారం తన చాంబర్‌లో బాధితురాలి తల్లికి అందజేశారు. భద్రాచలం ఏఎస్ఆర్ కాలనీకి చెందిన ఎస్.రాధ తన బిడ్డ నిమ్ముతో బాధపడుతుందని ఐటీడీఏ పీవోకు విన్నవించారు. చిన్నారి వైద్యం కోసం ఈ సహాయం అందించినట్లు పీవో తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్వో భాస్కరన్ పాల్గొన్నారు.

భద్రాద్రిలో కార్తీక శోభ

శివాలయంలో స్వామివారికి పుష్పాంజలి సేవ చేస్తున్న అర్చకులు

శివాలయంలో వైభవంగా పుష్పాంజలి సేవ

భద్రాచలం, నవంబర్ 18 : భద్రాచలం పట్టణంలో కార్తీకశోభ సంతరించుకుంది. కార్తీక మాసం సందర్భంగా సోమవారం భక్తులు పవిత్ర గోదావరి వద్దకు పెద్దఎత్తున చేరుకుని నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం నది ఒడ్డున కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి అనుబంధ ఆలయమైన శివాలయానికి చేరుకుని అక్కడ స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం కార్తీక దీపాలను ఆలయ ఆవరణలో వెలిగించారు.

నది ఒడ్డున కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

శివాలయం నుంచి గోదావరికి నదీ హారతి చూపుతున్న అర్చకులు

పేలుడు పదార్థాలపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న జీఎం శాలెంరాజు

రామవరం, నవంబర్ 18: గనుల్లో పేలుడు పదార్థాల వినియోగంపై సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్ సీవోఏ క్లబ్‌లో అవగాహన సదస్సును డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సౌత్ సెంట్రల్ జోనల్ ఉమేష్ ఎం సావర్కర్, డీడీఎంఎస్ కమలేష్ కుమార్ వర్మ సోమవారం నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జీఎం (సేఫ్టీ) కేజీ తివారి, ఎస్వోటు జీఎం కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పునఃశ్చరణ తరగతులు ప్రారంభం

మాట్లాడుతున్న సెక్యూరిటీ జీఎం లక్ష్మీనారాయణ

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 18: సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి వృత్తి నైపుణ్యాన్ని పెంచేందుకు ఎస్ అండ్ పీసీ కార్పొరేట్ ట్రైనింగ్ సెంటర్‌లో 78వ బ్యాచ్ సెక్యూరిటీ గార్డుల పునఃశ్చరణ శిక్షణా తరగతులను సెక్యూరిటీ జీఎం లక్ష్మీనారాయణ సోమవారం ప్రారంభించారు. ట్రైనింగ్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

సైన్స్‌తోనే సమాజాభివృద్ధి

ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంపీ రఘురాంరెడ్డి

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 18: సైన్స్‌తోనే సమాజం అభివృద్ధవుతుందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలోని విక్రమ్ సారాభాయ్ ప్రాంగణంలో మూడు రోజులపాటు జరగనున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి సోమవారం ప్రారంభించారు. విద్యార్థుల ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. ఎంపీ మాట్లాడుతూ... సైన్స్ లేకుంటే ప్రగతి లేదని అన్నారు. విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, డీఈవో వెంకటేశ్వరాచారి, గురుకులాల జోనల్ అధికారి స్వరూపరాణి, జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సర్వే నిర్వహించాలి

– ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

కులగణన సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దుమ్ముగూడెం, నవంబర్ 18 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం దుమ్ముగూడెం గ్రామానికి వచ్చిన ఆయన సర్వేను పరిశీలించారు. సర్వేకు ప్రజలు సహకరించాలని, సర్వేలోని అంశాలకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మౌలిక వసతులపై దృష్టి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 18: కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెప్పారు. కొత్తగూడెంలోని వివిధ వార్డుల్లో సోమవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని అన్నారు. మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డిప్యూటీ తహసీల్దార్ అంజద్ పాషా, డీఈ రవికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లెందు, నవంబర్ 18: ప్రైవేటు ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీపై పీవైఎల్, పీఓడబ్ల్యూ ఉద్యమం చేపట్టాయి. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను రాష్ట్ర కార్యదర్శులు వాంకుడోత్ అజయ్, చంద్ర అరుణ సోమవారం స్థానిక చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ఆవిష్కరించారు. నాయకులు రాకేష్, సావిత్రి, ధరావత్ దేవా, కెచ్చల కల్పన, కోర్స రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమావేశం

అశ్వారావుపేట, నవంబర్ 18: మండలంలోని వినాయకపురం గ్రామంలో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమావేశాన్ని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ నిర్వహించారు. నాయకులు గన్నిన రామకృష్ణ, పఠాన్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ అధికారుల తీరు అభ్యంతరకరం

గిరిజనులతో మాట్లాడుతున్న ప్రభాకర్

అశ్వారావుపేట, నవంబర్ 18: మండలంలోని ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో పేదలు వేసుకున్న గుడిసెలను అటవీ శాఖాధికారులు దౌర్జన్యంగా తొలగించడం అభ్యంతరకరంగా ఉందని సీపీఐ–ఎమ్ఎల్ (మాస్ లైన్) జిల్లా కార్యవర్గ సభ్యుడు గోకినపల్లి ప్రభాకర్ అన్నారు. బాధిత గిరిజనులతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్న నలుగురిని, వాహనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వాసం బుచ్చిరాజు, కుంజా అర్జున్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఎం మండల మహాసభ

ఇల్లెందు రూరల్, నవంబర్ 18: సీపీఎం మండల మహాసభ మంగళవారం సుందరయ్య నగర్‌లో జరగనుంది. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, నాయకులు సోమయ్య, అన్నవరపు కనకయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్ పాల్గొంటారు.

సీపీఎం మండల కన్వీనర్‌గా నరసింహారావు

టేకులపల్లి, నవంబర్ 18: సీపీఎం మండల కన్వీనర్‌గా ఈసం నరసింహారావును సోమవారం టేకులపల్లిలో జరిగిన మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సభ్యులుగా కడుదుల వీరన్న, పూనెం స్వామి, చంద్రశేఖర్, కుంజ రమేష్, ధనసరి వీరస్వామి, దొడ్డ సావిత్రి, సంపత్, పాయం వెంకన్న ఎన్నికయ్యారు. జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.